# అభ్యర్థులకు సూచనలు

**2** సంవత్సరముల **D.ElEd.** కోర్సులో ప్రవేశము కొరకు **DEECET-2016** ను కంప్యూటర్ ఆధారిత పరీక్ష **(CBT)** గా రాష్ట్రవ్యాప్తంగా **17-05-2016** నుండి **19-05-2016** వరకు ప్రతిరోజు రెండు విడతలుగా నిర్వహించబడుచున్నది. ఈ పరీక్షకు గణితం ఐచ్ఛికంగా **31211** మంది, భౌతిక శాస్త్రము ఐచ్ఛికంగా **6982** మంది, జీవశాస్త్రం ఐచ్ఛికంగా **20093** మంది, సాంఘిక శాస్త్రము ఐచ్ఛికంగా **25882** మంది, ధరఖాస్తు చేసుకొని యున్నారు. వారికి వివిధ ప్రాంతములలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.

**పరీక్షకు ముందుగా అభ్యర్థులు చేయవలసిన పని :**

- హాల్ టికెట్‌ను డౌన్ లోడ్ చేసుకోగానే క్రింది వివరములను పరిశీలించుకొనవలెను.
- పరీక్ష తేది సమయము, హాల్ టికెట్ సంఖ్య పరీక్షా కేంద్రము చిరునామా.
- అభ్యర్థి పేరు సరిగా ముద్రించబడినది లేనిది మరియు ఇతర వివరములు.
- హాల్ టికెట్ పై ముద్రించ బడిన సూచనలు. తప్పని సరిగా చదవాలి.
- అభ్యర్థులందరు తప్పని సరిగా **deecetap.cgg.gov.in** మరియు **Dese.ap.gov.in** వెబ్ సైట్ నందు ఉంచబడిన కంప్యూటర్ ఆధారిత పరీక్షకు సంబంధించిన మాదిరి పరీక్ష పేపరును ప్రాక్టీస్ చేయవలెను/ ప్రయత్నించవలెను.
- కంప్యూటర్ ఆధారిత పరీక్ష **ఉదయము 10.00 గంటల నుండి** మ. 12-30 గంటల వరకు, మొదటి విడత మరియు **మధ్యాహ్నము 2-30 గంటల నుండి** సాయంత్రం 5.00 గంటల వరకు రెండవ విడతగా నిర్వహించబడను. అభ్యర్థులకు కేటాయించిన తేది, సమయంలో మాత్రమే కేటాయించబడిన పరీక్షా కేంద్రములోనికి పరీక్షకు అనుమతించబడతారు.
- ఉదయపు విడతకు హాజరగు అభ్యర్థులు **ఉదయము 9.00** గంటలకు మధ్యాహ్నపు విడతకు హాజరగు అభ్యర్థులు మధ్యాహ్నము 1.30 గంటలకు విధిగా పరీక్షా కేంద్రములో రిపోర్టు చేయవలెను. ఆలస్యముగా వచ్చిన అభ్యర్థులు పరీక్షకు అనుమతించబడరు.

**పరీక్షా సమయంలో:**

హాల్ టికెట్ నందు మీకు ఇచ్చిన పాస్ వర్డ్ తో మీకు కేటాయించిన కంప్యూటర్‌లో **login** అవవలెను. లాగిన్ అయిన తరువాత మానిటర్ తెరపై క్రింది విధంగా కనిపిస్తుంది.

- మీ యొక్క వివరములను సరిచూసుకొని **"I confirm"** లేదా **"I Deny"** పై క్లిక్ చేయవలెను.
- పరీక్షకు సంబంధించిన అన్ని సూచనలను క్షుణ్ణంగా చదవి అవగాహన చేసుకోవలెను.
- నాకు కేటాయించిన కంప్యూటర్ సరియైన స్థితిలోనున్నది. సూచనలను చదివి అవగాహన చేసుకొన్నాను. అను **" box"** ను క్లిక్ చేయవలెను.
- సూచనలను చదివిన తరువాత ప్రారంభించుటకు సిద్ధంగా నున్నాను **" I am ready to begin "** బటన్ ను క్లిక్ చేయవలెను.
- ప్రశ్నలకు యిచ్చిన 4 సమాధానాలలో సరియైన సమాధానాన్ని ఎంచుకొనుటకు మౌస్ " **Mouse"** ను మాత్రమే వినియోగించవలెను.
- ఆన్ లైన్ పరీక్ష - పరీక్షా పత్రాన్ని చూపించు స్క్రీన్ (తెర) కుడిచేతి పై భాగమున ఇంకనూ మిగిలి వున్న పరీక్షా సమయం కనిపిస్తుంది.

P.T.O

మీ సమాధానాలను నమోదు చేయు ప్రక్రియ ఆధారంగా ప్రశ్నా సంఖ్యలు రంగు మరియు వివిధ ఆకారాలతో ఉంటాయి.

1. ఎరుపు " **(Red.Inverted Pentagon)**" సమాధానము రాయని ప్రశ్నలకు .
2. తెలుపు చదరము " **(white-square)**" ప్రయత్నించని ప్రశ్నలకు
3. ఆకుపచ్చ పంచభుజి " **(Green-Pentagon)**" ప్రయత్నించిన ప్రశ్నలకు
4. వైలెట్ " **(violet-circle)**" సమీక్ష కొరకు గుర్తించిన ప్రశ్నలకు
5. వైలెట్ " **(violet-circle with a green tick)**" సమాధానము రాసి తరువాత సమీక్ష చేయుటకు అభ్యర్థి గుర్తించిన ప్రశ్నలు.

- ఒక ప్రశ్నకు మీ సమాధానాన్ని గుర్తించిన పిదప మీ సమాధానాన్ని " **save**" చేసి తరువాత ప్రశ్నకు వెళ్ళుటకు " **save & next button** " ను నొక్క వలెను . తరువాత ప్రశ్నకు వెళ్ళుటకు ముందు " **save & next button** " ను **click** చేసినారా లేదా గమనించుకోగలరు.
- ఒక ప్రశ్నకు సమాధానాన్ని గుర్తించిన తరువాత మరల సరిచేసుకొనుటకు, మార్చుకొనుటకు " **CLEAR RESPONSE** " బటన్‌ను క్లిక్ చేయవలెను .
- మానిటర్ తెర కుడి వైపున సమాధానము రాసిన ప్రశ్నలు, సమాధానం చేయని ప్రశ్నలు, సమీక్షకు గుర్తించిన ప్రశ్నల " **ready reference**" కనిపిస్తుంది.
- సమాధానము ఎంపిక చేసి సమీక్ష కొరకు గుర్తించిన ప్రశ్నలు సమాధానము రాయబడిన ప్రశ్నలుగానె భావించబడును.
- ప్రశ్న సమాధానములు పెద్దసైజు అక్షరాలుగా కనపడవలెనన్న ఇన్విజిలేటర్ దృష్టిక తీసుకొని వెళ్ళవలెను .
- పరీక్ష జరుగు సమయము నందు ఎప్పుడైనను సూచనలను చూడవచ్చు, సూచనలను చూచుటకు " **INSTRUCTIONS** " అను బటన్ పై క్లిక్ చేయవలెను.
- పరీక్ష పూర్తి అగు సమయంలో " **SUBMIT** " బటన్ " **activate** " అవుతుంది. పరీక్షను ముగించుటకు ముందు " **SUBMIT** " బటన్ ను క్లిక్ చేయవలెను.
- యాంత్రికంగా కాని వ్యక్తులు చేయుట వలనకాని " **logout** " ఐనచో అప్పటి వరకు రాసిన సమాధానాలు " **save** " అగును . తిరిగి ఆగిపోయిన వద్దనుండె పరీక్ష ప్రారంభమగును.
- ఏ విధమైన సాంకేతిక సమస్యలున్నను ఇన్విజిలేటర్ దృష్టికి తీసుకొని వెళ్ళవలెను.

**చేయకూడనవి.**

కీబోర్డ్‌ను తాకరాదు. తాకినచో మీ " **ID lock** " అగును. అలాంటి పరిస్థితిలో మీ " **ID** " ని " **un lock** " చేయుటకు " **invigilator** " దృష్టికి తీసుకొని వెళ్ళగలరు.

- పరీక్షా కేంద్రములోనికి సెల్ ఫోన్స్ " **ipod** " మొదలకు ఎలక్ట్రానిక్ పరికరములు అనుమతించబడవు. కావున తీసుకొనిరాకూడదు.
- ఏ విధమైన అక్రమ పద్ధతులు పాటించరాదు.
- పరీక్షా రాయు ఇతర అభ్యర్థులతో మాట్లాడరాదు. అంతరాయం కలిగించరాదు.
- పరీక్షా సమయం పూర్తి అగువరకు పరీక్షా గదిని విడిచి వెళ్ళరాదు.